నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఆదివారం 24, మార్చి 2024 పేజీలు - 8

# యాదగిరిగుట్టలో టీజేయూ డైరీని ఆవిష్కరిస్తున్న విప్ బీర్ల అయిలయ్య



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. తెలంగాణ జర్నలిస్టు యూనియన్ (టీజేయూ) - 2024 నూతన డైరీని శనివారం యాదగిరిగుట్ట పట్టణంలోని బీర్ల నిలయంలో ఆయన ఆవిష్కరించారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ జర్నలిస్టులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని అయిలయ్య కోరారు. టీజేయూ జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ షానూర్, మండల అధ్యక్షుడు చిమ్మని రాజు తదితరులు పాల్గొన్నారు.





### టియుడబ్ల్యూజె (ఐజెయు) ఆధ్వర్యంలో

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని జేసికి వినతి

***ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో***

రాష్ట్ర పిలుపుమేరకు టియుడబ్ల్యూజె, ఐజెయు ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కమిటీ కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టరుకు వినతిపత్రం అందజేసి జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొన్నటువంటి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియా జర్నలిస్టులు సమస్యలపై వెజ్ బోర్డ్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మీడి యా కమిషన్ రాజ్యాంగ భద్రత కల్పించాలని భారత ప్రజాస్వామ్యానికి నాలుగవ స్తంభంగా పరిగణిస్తున్న జర్నలిస్టులకు స్వేచ్ఛను కల్పించి జర్నలిస్టుల భద్రత రక్షణ మీడియా స్వేచ్ఛ కోసం కేంద్ర ప్రభుత్వం వెంటనే చట్టాన్ని తీసుకురావాలని వర్కింగ్ జర్నలిస్టులు నాన్ వర్కింగ్ జన్మించిన కోసం తక్షణమే ప్రభుత్వం వేస్ట్ బోర్డ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలోని గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్నటువంటి ఇండ్లు ఇండ్ల స్థలాలను ప్రభుత్వం ఎమ్మటే పరిష్కరించాలని గత పాలనలో జర్నలిస్టులు అనేక ఇబ్బందులు పడ్డ పరిస్థితి గమనించిన నూతన ప్రభుత్వం వారికి హెల్త్ కార్డులు ఇండ్ల స్థలాలు ఇండ్లు త్వరగా నిర్మాణం చేసి వారి సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా నల్గొండ జిల్లా అధ్యక్షులు దోటి శ్రీనివాస్, ప్రెస్‌క్లబ్ జిల్లా అధ్యక్షుడు పులిమామిడి మహేందర్ రెడ్డి, ఉమ్మడి జిల్లా సూర్య బ్యూరో దోసపాటి సత్యనారాయణ, నల్లగొండ జిల్లా సూర్య బ్యూరో మాదరి యాదగిరి, సీనియర్ జర్నలిస్టు రెడ్డిపల్లి యాదగిరి, నల్గొండ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు చిన్న పత్రికల సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల రామకృష్ణ, సిటీ కేబుల్ రవి, ఫోటోగ్రాఫర్స్ చిలుముల నరేందర్, శ్రీనివాస్, విజయ్, భజరంగ్, సీనియర్ జర్నలిస్టు ముత్తయ్య, చింత యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్వామివారి నిత్య కళ్యాణం



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి పుణ్యక్షేత్రంలో శనివారం భక్తులు స్వామివారిని దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. ప్రధానాలయంలో నిత్య ఆరాధనలు కళ్యాణంతో పాటు సుదర్శన నరసింహ హెూమం పర్వాలు శాస్త్రపరంగా జరిగాయి. సుప్రభాతంతో పంచనారసింహులను మేలుకొల్పి పూజారులు ఆరతి నివేదన జరిపి ఉత్సవమూర్తులను పంచా మృతంతో అభిషేకించారు. దర్శనమూర్తులకు స్వర్ణపుష్పార్చన జరిపి అలంకరించారు. వేదమంత్రాలతో సుదర్శన నారసింహ హెూమం జరిగింది. విశ్వక్సేన ఆరాధనతో పాంచరాత్ర ఆగమశాస్త్రను సారంగా నిత్య కళ్యాణం చేపట్టారు. సాయంత్రం అలంకార సేవ ప్రతిష్టామూర్తులకు ఆరాధన జరిపారు. రాత్రి 9 గంటలకు స్వామివారికి ఆరగింపు అనగా నివేదన తదుపరి 9:45 నిమిషములకు ద్వారబంధన. శనివారం వివిధ కైకేర్యాలలో వచ్చిన ఖజానా 38,03,491.



# ఇబ్రహీంపేటలో జాతీయ సేవా పథకం

హాలియా, మేజర్‌న్యూస్ : నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గ హాలియా మండల పరిధిలోని ఇబ్రహీంపట్నం గ్రామంలో ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు వారం రోజులు ప్రత్యేక శీతాకాల శిబిరం ముగింపు సమావేశం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఎన్‌ఎస్‌ఎస్ విభాగం కోఆర్డినేటర్ డాక్టర్ పి.మద్దిలేటి విచ్చేసి వాలంటీర్స్ గ్రామంలో చేసిన సేవలను కొనియాడారు గ్రామంలో విధులను శుభ్రపరచడం, ఓటరు అవగాహన ర్యాలీ. ఆరోగ్య శిబిరం నిర్వహించి. పరిశుభ్రతపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించిన తీరును అభినందించారు. అదేవిధంగా అంటు వ్యాధులపై నిర్వహించిన సర్వే ఫలితాలను ప్రిన్సిపాల్‌కి అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి రవికుమార్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి.యాదయ్య, ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ వన్ కోఆర్డినేటర్ సిహెచ్.రాజు, కళాశాల అధ్యాపకులు, హాలియా డిగ్రీ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఓయూ ఉద్యమ కెరటం అశోక్‌కు డాక్టరేట్

రామన్నపేట, మేజర్‌న్యూస్ : పుట్టిన కొన్నాళ్లకే పోలియో బారిన పడ్డాడు. అయినా ఏ మాత్రం కృంగిపోకుండా జీవితంలో ఏదైనా సాధించాలనుకున్నాడు. తల్లిదండ్రుల సంరక్షణలో చదువుల్లో రాణించాడు. పట్టు వదలని విక్రమార్కుడిలా భీష్మించాడు. ఉన్నత చదువుల్లో రాణిస్తూనే తెలంగాణ మలిదశ ఉద్యమంలో ఉద్యమ కెరటమయ్యాడు. రాజకీయాల్లో రాణించాడు. తనలాంటి అంగవైకల్యం గలవారికి రాజకీయాల్లో సమాన అవకాశాలు దక్కేలా చూడాలని పరిశోధన మొదలుపెట్టాడు. ఆ పరిశోధన విజయవంతంగా పూర్తి చేసుకొని ప్రఖ్యాత ఉస్మానియా యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ పట్టా అందుకున్నాడు. యాదాద్రి జిల్లాకు చెందిన ఎర్రోళ్ల(నకరకంటి) అశోక్ మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన నకరకంటి అశోక్ ఉస్మానియా యూనివర్సిటీలో రాజనీతి శాస్త్రం పొలిటికల్ పార్టిసిపేషన్ పర్సన్స్ విత్ డిజబులిటీ ఏ స్టడీ ఆఫ్ తెలంగాణ స్టేట్(రాజకీయాల్లో దివ్యాంగుల భాగస్వామ్యం తెలంగాణలో అధ్యయనం) అనే అంశంపై ఓయూ రాజనీతి శాస్త్రం విశ్రాంత ప్రొఫెసర్ జాడి ముసలయ్య (హెచ్‌ఓడీ) పర్యవేక్షణలో పరిశోదన పూర్తి చేశారు. రాజకీయ హక్కుల కోసం అనే అంశంతో తన పరిశోధన గ్రంథాన్ని సమర్పించారు. అందుకు అత్యున్నత పీహెచ్‌డీ డిగ్రీని ఉస్మానియా యూనివర్సిటీ ప్రకటించింది. ఈ పరిశోధన దేశ, రాష్ట్ర రాజకీయాల్లో దివ్యాంగులకు అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాల్లో రాజకీయ ప్రాధాన్యత లేనందున వారికి చట్టసభల్లో కచ్చితమైన అవకాశాలు కల్పించాలని తెలియపరుస్తూ వివిధ రాజకీయ పార్టీలు, నాయకులకు ఈ అంశం ఎంతో ఉపయోగపడుతుంది అని, నకరకంటి అశోక్ తెలిపారు. కుటుంబం నేపథ్యం మండలంలోని వెల్లంకి గ్రామంలోని ఎర్రోళ్ల(నకరకంటి) మల్లయ్య నరసమ్మలకు అశోక్ జన్మించారు. ఒక ఆడబిడ్డ, అయిదుగురు అన్నదమ్ముల్లో చివరి వ్యక్తి. అర్ధాంగి శ్రావణి, కూతురు హెశుశ్రీ, కుమారుడు ఓపీర్ కరుణ కుమార్‌లు.



నిరుపేద కుటుంబంలో పుట్టి చిన్ననాటి నుంచే ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నారు. తన అక్క వివిధ ప్రాంతాలకు వలస కూలీలుగా పనులకు వెళ్లేవారు. ఆ సందర్భంలో ప్రాథమిక విద్యాభ్యాసంలో ఆటంకం ఏర్పడినా చదువును ఎక్కడ నిర్లక్ష్యం చేయలేదు. ప్రపంచంలోనే ఉన్నత విద్యావంతులు, మేధావుల్లో ఒకరైన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ని ఆదర్శంగా తీసుకున్నారు. తన మేనమామ కాసర్ల లింగయ్య, భువనగిరి మాజీ జడ్పీటీసీ సందెల సుధాకర్ ప్రోత్సాహంతో సొంతూరు వెల్లంకిలో ప్రభుత్వ పాఠశాలలో 10 తరగతి పూర్తి చేశారు. అనంతరం పద్మశాలి(నేత) పని చేసుకుంటూనే రామన్నపేటలో ప్రభుత్వ కళాశాలల్లో ఇంటర్, డిగ్రీ, పూర్తి చేసి 2009లో ఓయూలో పీజీ పూర్తి చేశారు. 2011లో ఓయూలో ఎంఎస్ డబ్ల్యూ, 2012లో బీఈడీ పూర్తి చేశారు. 2017లో పీహెచ్‌డీలో చేరారు. ఎనిమిదో తరగతి చదివే రోజుల్లోనే రాజకీయాలకు ఆకర్షితుడై విద్యార్థి నాయకుడిగా

మిగతా 2లో

సూర్య



# భగత్ సింగ్ స్ఫూర్తితో నిరుద్యోగ, విద్యారంగ సమస్యల పై యువత ఉద్యమించాలి

## డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాసాని కిషోర్



నడిగూడేం,మేజర్‌న్యూస్:భగత్ సింగ్ స్ఫూర్తి తో నిరుద్యోగ,విద్యారంగ సమస్యల పై యువత ఉద్యమించాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాసాని కిషోర్ పిలుఒపు నిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని సుందరయ్య భవన్‌లొ డివైఎఫ్ఐ ఆధ్వర్యం లో నిర్వహించిన భగత్ సింగ్ వర్ధంతి సభ లో ఆయన ముఖ్య అథిధిగా పాల్గొని మాట్లాడారు. దేశం లో పేదరికం,నిరుద్యోగం అసమానతలు లేని సమసమాజం కోసం కృషి చేయడమే భగత్ సింగ్ కు మనమిచ్చే ఘన నివాలులు అన్నారు. యువత మత్తు పదార్ధాలకు బానిసలు కాకుండా భగత్ సింగ్ కన్న కలల ను సాకారం చేయాలన్నారు. యువతను సన్మార్గం లోకి తెచ్చేందుకు డివైఎఫ్ఐ రాజీ లేని పోరాటాలు చేస్తుందన్నారు. అనంతరం భగత్ సింగ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమం లో డివైఎఫ్ఐ నాయకులు కొరట్ల బ్రహ్మయ్య,కాసాని రాంబాబు,వినోద్,ఉపేందర్,చంటి గణే ష్,వంశీ పాల్గొన్నారు.

# ప్రీతం జన్మదిన వేడుకలు



భువనగిరి మేజర్‌న్యూస్ః ఎస్సీ కార్పోరేషన్ ప్రీతం జన్మదిన వేడుకలలో కాంగ్రేస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ నాగారం శంకర్ పాల్గోన్ని కేక్ కట్ చేసి శాలువాతో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్ మాటలాడుతు తెలంగాణ రాష్ట్ర కాంగ్రేస్ కమీటి ఎస్సీ విభాగం అధ్యక్షులు మరియు ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ ప్రీతం అంచలెంచలుగా ఎదిగిన వ్యక్తి అని,రాబోయో రోజులలో కూడ మరిన్ని ఉన్నత పదవులను అందుకోవాలని,భగంతుడు నిండు నూరేళ్ళు ఇవ్వాలని భగంతుని కోరుకుంన్నట్టు తెల్పారు. ఈ కార్యక్రమములో జిల్లా యువజన కాంగ్రేస్ అధ్యక్షులు బర్రె నరేష్,ఉపాధ్యక్షులు గణేష్,పిల్లిసాయి తదితరులు పాల్గోన్నారు.

**భువనగిరి :** రానున్న రోజులలో పరిన్ని ఉన్నతమైన పదవులను చేరుకోవాలని జిల్లా



యువజజన కాంగ్రేస్ అధ్యక్షులు బర్రె నరేష్ ఆకాంక్షించారు. ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ జన్మదినం సందర్భంగా పాల్గోన్ని శాలుతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బర్రె నరేష్ మాటలాడుతు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ప్రజలకు మేలు చేస్తు,ఉన్నత పదవులను రాబోయో రోజులలో ఆందుకోవాలని కోరారు. భగంతుడు నిండు నూరేళ్ళు జీవించే భాగ్యంను అందించాలని కోరానని తెల్పారు. ఈ జన్మదినప వేడుకలలో పిసిసిఎస్సీ విభాగం రాష్ట్ర కన్వీనర్ నాగారం శంకర్,జిల్లా కాంగ్రేస్ ఎస్సీ విభాగం అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్,ఉపాధ్యక్షులు కొండాపురం గణేష్,యువజన కాంగ్రేస్ అసేంబ్లీ ప్రదాన కార్యదర్శి పిల్లి సాయి తదితరులు పాల్గోన్నారు.

# రాములబండలో ఘనంగా రథోత్సవం



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : రాములబండాలో రథోత్సవం ఘనంగా జరిగింది. త్రిడింది. చిన జీయర్ స్వామి పర్యవేక్షణలో సీత రాములకళ్యాణోత్సవమ్ ఘనంగా జరిగింది. ఉరి ప్రజలు సహోయం సహకారంతో నూతన రాధ ఉత్సాహం అంగ రంగ జరిగింది. గ్రామ ప్రజలు సహోయం సహకారం ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలి అని వారు కోరారు. ఈ రాదోత్సవ కార్యక్రమంనకుముఖ్య అతిధిగాజిల్లా అడిషనల్ యస్.పి. రాములునాయక్ వచ్చి స్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ స్వామి కళ్యాణము రథోత్సవం గ్రామ పెద్దలు దోమలపల్లి ప్రభాకర్ రావు, అమరేందర్ రావు, విజయ్ రామ రావు, సంధ్య రావు, సుమన్ రావు శశిదర్ రావు దోమలపల్లి హరి కిషన్ రావులో గ్రామ సర్పంచ్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# అంగన్వాఢీ కేంద్రంలో హోలీ సంబరాలు



భువనగిరి మేజర్‌న్యూస్ః హోలీ సంబరాలు ముందుగానే మండల పరిధిలోని చందుపట్ల గ్రామములోని అంగన్వాఢీ-1లో మొదలైనాయి. చిన్నారులు ,అంగన్వాఢీ టీచర్ భాగ్య మరియు తల్లులతో కలసి ముఖాలకు రంగులు చల్లుకుని హోలీ సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు టీచర్ భాగ్య హోలీ పై అవగాహన కల్పించారు. రసాయనాలతో కూడిన రంగుల వలన కలిగే అనార్ధాలను వివరించారు. నేచరల్‌గా ఏలాంటి రసాయనాలు లేకుండే రంగులతో హోలీని జరుపుకోవాలని కోరారు.

# ఆర్దిక సహాయం అందించిన కౌన్సిలర్ వడిచర్ల లక్ష్మి కృష్ణ యాదవ్



భువనగిరి మేజర్‌న్యూస్ః భువనగిరి పట్టణంలోని 19వ వార్డు శివానగర్‌కు చెందిన రంగపురం బిక్షపతి మృతి చెందడంతో వార్డు కౌన్సిలర్ వడిచెర్ల కృష్ణ యాదవ్ బిక్షపతి సందర్శించి,బిక్షపతి మృతదేహనికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళులు అర్పించారు. తన వంతు సహయంగా రూ॥5వేలను కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమములో డాకూరి ప్రకాశ్,గౌరీ,నరేష్,తాడూరి అంజయ్య,తాడూరి బాలరాజు తదితరులు పాల్గోన్నారు.

# ఓయూ ఉద్యమ కెరటం అశోక్‌కు డాక్టరేట్

*(మొదటిపేజీ తరువాయి)*

మొదలై విద్యార్థి విభాగం అధ్యక్షుడిగా పనిచేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమకారుడిగా పోరాటాలు చేశారు. పాలమూరు యూనివర్సిటీ విద్యార్థి విభాగం అధ్యక్షుడిగా గతంలో పనిచేశారు.

***పద్మశ్రీ కూరెళ్ల విఠలాచార్య అభినందన.....***

వికలాంగుల హక్కుల కోసం పని చేశారు. ఉన్నత విద్యకై ఉస్మానియా యూనివర్సిటీకి వచ్చిన తర్వాత ఓయూ తెలంగాణ ఉద్యమ నిర్మాణంలో సుదీర్ఘ కాలం పాటు క్రియాశీలక పాత్ర పోషించారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో బీఆర్ఎస్(టీఆర్ఎస్) అధ్యక్షుడు కేసీఆర్, ప్రొఫెసర్ కోదండరాంతో కలిసి ఎన్నో ఉద్యమాలు చేశారు. అనేక సమస్యలపై నిరంతరం పోరాటం చేశారు. తన కాలు రెండుసార్లు విరిగినా మొక్కవోని ధైర్యంతో పోరాడారు. ఈక్రమంలో తనపై అనేక కేసులు బనాయించి పలుమార్లు బైండోవర్లుగా నిర్బంధించినా తన పోరాటం మాత్రం ఆపలేదు. తెలంగాణ కొరకై ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా జరిగిన అనేక పోరాటాల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా పద్మశ్రీ డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్య నకరకంటి అశోక్ ను అభినందించారు.

***వారి సహకారంతో.....***

ఉన్నత విద్యలో ఆర్థికంగా, మాటపూర్వకంగా, వివిధ సహోయ సహకారాలు అందించిన, వెల్లంకి గ్రామ మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి, రావిటి మల్లికార్జున్, మాజీ సర్పంచ్ కూరెళ్ల నరసింహాచారి, ఎడ్ల నరేందర్ రెడ్డి, ఈడెం శ్రీనివాస్, తూడి మురళీధర్, మాజీ సర్పంచ్ తాళ్లపల్లి సత్తిరెడ్డి, తాళ్లపల్లి మధుసూదన్ రెడ్డి, మడూరి ప్రభాకర్ రావుకు, స్నేహితులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కుటుంబ సభ్యులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య, ప్రొఫెసర్ ఎం.బ్రహ్మానందం, రంజిత్ ఓపిర్, జేమ్స్ జగదీష్, మంత్రులు, ఎమ్మెల్యేలు, గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ సంఘాల నాయకులు, విద్యార్థులు, శ్రేయోభిలాషులు, గ్రామ ప్రజలు అభినందనలు తెలియజేశారు.

# మహా మంచిమాట

కులం అడ్డుగోడలు - మతం నిలువు గోడలు మనిషి జీవితాన్ని ఛిద్రం చేస్తున్న సమాజం మనది. తమ కులానికి చెందని వారిని, తమ మతం కానివారిని ప్రేమించినందుకు, పెండ్లాడినందుకు సొంత బిడ్డల్ని సైతం నిర్థాక్షిణ్యంగా నరికి చంపుతున్న దుస్థితి. ఈ నేపథ్యంలో బుధవారంనాడు సర్వోన్నత న్యాయస్థానం కుల, మతాంతర వివాహాలపై వెలువరించిన అభిప్రాయం అక్షరాలా అనుసరణీయం. ''కులాంతర, మతాంతర వివాహాలకు వ్యతిరేకం కాదు. అలాంటి వివాహాలవల్ల 'సమాజవాదం' బలపడుతుంది. హిందూ-ముస్లిమ్ వివాహాలు కూడా ఆమోదయోగ్యమే. చట్టప్రకారం ఒకరినొకరు పెండ్లాడితే సమస్య ఏముంటుంది. కులాల అంతరాలు కూడా తొలగిపోతే మంచిదే. ఉన్నత కులాలు, నిమ్న కులాలుగా చెప్పుకుంటున్నవాళ్లు పెండ్లిండ్లు చేసుకుంటే మరింత మేలు" అని జస్టిస్ అరుణ్ మిశ్రా, జస్టిస్ ఎం.ఆర్.షాలతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఛత్తీస్‌ఘడ్‌కు చెందిన హిందూ యువతిని ముస్లిం యువకుడు హిందూ మతంలోకి మారి పెండ్లి చేసుకోవడాన్ని వ్యతిరేకిస్తూ ఆమె తండ్రి హైకోర్టును ఆశ్రయించగా, హైకోర్టు ఆ ఇద్దరూ కలిసి జీవించవచ్చునని తీర్పునిచ్చింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ అమ్మాయి తండ్రి సుప్రీం కోర్టును ఆశ్రయించగా ఈ కేసును విచారించేందుకు ధర్మాసనం అంగీకరించలేదు. ఈ కేసు విచారణ జరపబోమని స్పష్టం చేస్తూ ''ఆమె ప్రయోజనాలు కాపాడాలని తాము కోరుకుంటున్నామని, ఆ యువతిని బాగా చూసుకోవాలని, నమ్మకమైన భర్తగానేకాక గొప్ప ప్రేమికునిగా మసలుకోవాలని" కోర్టు అతనికి సూచించింది.

భారత రాజ్యాంగం, చట్టం ఏనాడూ కుల, మత వివక్షలను అంగీకరించలేదు. వ్యక్తులు ఏ మతం నుంచి ఏ మతంలోకైనా మారే స్వేచ్ఛను, అలాగే ఏ మతం, కులంవారినైనా వివాహమాడే అవకాశాన్ని కల్పించింది. ఇందుకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకునేవారిని శిక్షించేందుకు కఠిన చట్టాలు కూడా తయారు చేసింది. అయితే చట్టం కన్నా విశ్వాసం ముఖ్యమని భావించేవాళ్లు, రాజ్యాంగం కన్నా మనుధర్మం ఉత్తమమని నమ్మేవాళ్లూ మాత్రం చట్టాలను చట్టుబండలు చేసి మానవత్వాన్ని మంటగలుపుతున్నారు. మత విశ్వాసం, కులహౌదా చుట్టూ అల్లబడిన మాయ (మిత్)కు లోనై, 'స్థాయి' (స్టేటస్)కు బందీలై తమ కులం కలుషితం కాకుండా, మతం మలినం కాకుండా కాపాడుకోవాలన్న 'అహం'తో ఆలోచనలు కమ్మేయగా తమవేలితో తమ కండ్లనే పొడుచుకుంటున్నారు.

మానవత్వం ఉన్న తల్లిదండ్రులు, తోబుట్టువులు ఎవరైనా తాము అల్లారుముద్దుగా కనిపెంచుకున్న తమ రక్తం పంచుకు పుట్టిన వాళ్ళు పచ్చగా పది కాలాల పాటు బతకాలనుకుంటారు. అందుకు ఎంతో శ్రమిస్తారు. అయితే వివాహం విషయంలోకి వచ్చేసరికి తమ ఆచారాలను పాటించని తమ పిల్లల ఎడల హంతకులుగా మారిపోతారు. తమ పిల్లలను వివాహమాడే వ్యక్తులకు అన్ని అర్హతలు ఉన్నప్పటికీ, వారి దాంపత్య జీవితం సాఫీగా, సుఖవంతంగా సాగిపోతుందన్న నమ్మకమున్నప్పటికీ కేవలం కులం, మతం కారణంగా వారి వివాహాన్ని అడ్డుకుంటారు, వారిని అంతమొందించే దుస్థితికైనా దిగజారుతారు. దిగజారుతున్నారు కూడా. మన దగ్గర ప్రణరు ఉదంతం నుంచి, కేరళకు చెందిన హరియా ఇప్పుడు ఈ యువతి వరకూ ఇలాంటి ఉదంతాలు మన దేశంలో వేలూ లక్షలు. నిజానికిది ఒక భయంకరమైన మానసిక సమస్య. అంతకుమించి భావజాల సమస్య. అవును! వ్యక్తులను తమతమ కులాల.

# తాడూరి చంద్రయ్య పార్థివ దేహానికి నివాళ్ళులు అర్పించిన ఎమ్మెల్యే కుంభం



భువనగిరి మేజర్‌న్యూస్ః భువనగిరి పట్టణానికి చెందిన ప్రముఖ విద్యావేత్త మరియు ప్రైవేటు స్కూల రాష్ట్ర నాయకులు, శ్రీ చైతన్య విద్యాలయం చైర్మన్ తాడూరి చంద్రయ్య గుండెపోటుతో మరణించారు. ఈ సందర్భంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి, మున్సిపాల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొని చంద్రయ్య పార్థివ దేహంపై పూష్పగుచ్చం ఉంచి ఘనంగా నివాళ్ళులు అర్పించారు.

# భవిష్యత్‌లో సుజనా కళాసికం సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా చేరే అవకాశం ఉన్నది

## – పడాల శ్రీనివాస్ పటేల్



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : 25 సంవత్సరాల క్రితం న్యాయవాది వృత్తిని సాగిస్తు నేటికి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సుజనా కళాసికం, రాబోయో రోజులలో సుప్రీం కోర్టు వరకు పోయో అదృష్టం కలదని పడాల శ్రీని వాస్ పటేల్ ఆశా భావం వ్యక్తం చేసారు. 1997వ సంవత్సరంలో ఆలేరు లోని సీని యర్ న్యాయవాది దగ్గర, భువనగిరి లోని నరేంద్రప్రసాద్ దగ్గర ఆఫీస్‌లో న్యాయవా దిగా ప్రారంబించి భువనగిరి కోర్టులో ప్రస్దానం ప్రారంబించారు. అప్పటి నుండి పోటీ పరీక్షలకు తయారు అయ్యి నాయ్యమూర్తిగా అయ్యాక కరీంనగర్‌లో ఆదనపు జడ్జీగా, పదోన్నతిపై ప్రిన్సిపల్ డిస్టిక్ట్ జడ్జి, హైకోర్టులో రిజిస్ట్రార్‌గా నేడు హైకోర్టులో న్యామేర్తిగా విధులు నిర్వహిస్తున్నారని తెల్పారు.

# డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి వేడుకలు

## – గడ్డం వెంకట్ డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మున్సిపల్ కార్యదర్శి ఎండి ఖయ్యూం

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : దేశ స్వాతంత్రం కోసం చిన్నతనంలోనే ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ఉరికంభం ఎక్కిన భగత్ సింగ్ రాజ్ గురు సుఖ్ దేవ్ 93వ వర్ధంతి సందర్భంగా చౌటుప్పల్ డివైఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ సేవా కార్యక్రమం నిర్వహించారు.



ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం వెంకట్, డివైఎఫ్ఐ మున్సిపల్ కార్యదర్శి ఎండి ఖయ్యూం పాషా ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ భారతదేశ స్వతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించి అతి చిన్న వయసులోనే ఉరికంబాన్ని సైతం చిరునవ్వుతో ముద్దాడిన వీర యోధులు భగత్ సింగ్ రాజ్ గురు సుఖ్ దేవులు అని, వారి స్ఫూర్తితో యువత మతోన్మాదంపై పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి చరిత్రను వక్రీకరించి వీరయోధుల చరిత్రలను తప్పుగా ప్రచారం చేస్తున్నారని వారన్నారు. వీరితో పాటు కార్యక్రమంలో డివైఎఫ్ఐ మున్సిపల్ అధ్యక్షులు దేప రాజు, డివైఎఫ్ఐ నాయకులు ఎండి ఖాసిం, యానాల రాజశేఖర్ రెడ్డి, మొగుదాల గణేష్, బండారు నరసింహ, తడక మోహన్, ఉష్కాగుల రమేష్, ఆకుల ధర్మయ, కృష్ణ, ఎస్ఎఫ్ఐ మున్సిపల్ అధ్యక్ష, కార్యదర్శులు సాతిరి మనోజ్ కుమార్, దాసరి ప్రకాష్, పల్లె శివకుమార్, కిరణ్ నాయక్, మహేష్, ఫరాన్, మదు, ఆజం పాల్గొన్నారు.

# వివక్ష లేని సమాజం కోసం

సమాజంపై అవగాహన ఎందరికో ఉండొచ్చు... మార్చాలనే తపన కొందరికే ఉంటుంది. అలా తపించే వారిలో ప్రొఫెసర్ లక్ష్మి ఒకరు. సమానత్వం, వివక్ష లేని మరో సమాజం కోసం నిరంతరం పోరాడుతున్నారు. విద్యార్థి దశ నుంచే హ్యూమనిస్టుగా, యాక్టివిస్టుగా స్త్రీ సమానత్వం కోసం గొంతు విప్పారు. ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీకి మొదటి మహిళా ప్రిన్సిపల్‌గా చరిత్ర సృష్టించారు. రిటైర్‌మెంట్ తర్వాత కూడా స్త్రీ సమస్యలపై తన పోరాటం ఆపలేదు. ముఖ్యంగా ఇటీవల రాష్ట్రంలో పెట్రేగుతున్న కుల దురహంకార హత్యలకు వ్యతిరేకంగా తన గొంతు విప్పుతున్న ఆమెతో మానవి సంభాషణ...

ఇటీవల మన రాష్ట్రంలో కులదురహంకార హత్యలు బాగా జరుగుతు న్నాయి. వీటికి కారణం ఏమిటి?

ఇవి గతంలో కూడా ఉన్నాయి. అయితే బయటకు వచ్చే వాటి సంఖ్య చాలా తక్కువ. ఇప్పుడు మీడియా పెరిగిపోవడం వల్ల బయటకు ఎక్కువగా వస్తున్నాయి. కులం, మతం, మూఢనమ్మకాలు, సంప్రదాయాలు, ఇలా వీటన్నింటి వల్ల తల్లిదండ్రులు, కులపెద్దలు పిల్లల ఇష్టాలను అంగీకరించడం లేదు. రోజురోజుకు సమాజంలో కుల సమస్య పెరిగిపోతుంది. అందుకే ఈ హత్యలు జరుగుతున్నాయి.

ఈ వివాహాల వల్ల అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలు?

మొదట తల్లిదండ్రులు ఆమె ప్రేమను అంగీకరించరు. ఇంట్లో వాళ్ళ ఇష్టాన్ని కాదని పెండ్లి చేసుకుంటే ఇల్లు వదిలి వెళ్ళిపోవాలి. సమాజం కూడా అమ్మాయి నిర్ణయాన్ని స్వాగతించదు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక్కరికైనా ఉద్యోగం లేకపోతే బతకడం కష్టం. ఆర్థిక ఇబ్బందులు వస్తాయి. ఈ ప్రభావం అమ్మాయిలపైనే ఎక్కువగా ఉంటుంది.

అసలు తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే అవకాశం అమ్మాయిలకు ఎంత వరకు ఉందంటారు?

ఈ పితృస్వామ్య సమాజంలో ఆడపిల్లతో పాటే ఆంక్షలు, కట్టుబాట్లు కూడా పుడతాయి. ఎలాంటి బట్టలు వేసుకోవాలి?, ఎలా మాట్లాడాలి?, ఏం తినాలి?, ఎంత తినాలి? వరకు అన్నీ ఆంక్షలే. పెండ్లి సంబంధం వస్తే 'ఈ అబ్బాయి నాకు ఇష్టం లేదు' అని అంటే 'నోరుమూసుకో ఇంకెవరికీ చెప్పకు, నీ చెల్లెళ్ళకు పెండ్లి కాదు' అంటారు. రాజ్యాంగం ప్రకారం వివాహానికి సంబంధించి సమ్మతి హక్కు అమ్మాయికి ఉంది. కానీ దాన్ని ఎవ్వరూ పట్టించుకోరు. అమ్మాయికి జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కు, భావప్రకటనా స్వేచ్ఛ కల్పించాలి.

తల్లి ఇంటి పేరు, కులం పెట్టుకోవడంలో ఎన్నో ఆటంకాలు ఉన్నాయి. దీని గురించి మీరేమంటారు?

ఏ బిడ్డకైనా తల్లి ఒక వాస్తవం, తండ్రి ఓ నమ్మకం. తొమ్మిది నెలలు మోసిన తల్లి కులం బిడ్డకు వర్తించదంటారు. ఇది సరైనది కాదు. గతంలో స్కూల్లో తండ్రిపేరే అడిగేవారు. కానీ మహిళా ఉద్యమాల ఫలితంగా తల్లిపేరు కూడా చేర్చు కోగ లిగాం. అలాగే ఓ కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం పిల్లలు తల్లిదండ్రుల కులాల్లో తమకు ఇష్టమైన ఏ కులాన్నైనా పెట్టుకోవచ్చు.

మొదటి నుంచి మానవీయ విలువలతో పెరిగారు. మీ బాల్యం ఎలా గడిచింది?

మాది మిర్యాలగూడ. అక్కడే పుట్టి, పెరిగాను. అమ్మ విరాటమ్మ, నాన్న రామచంద్రయ్య. ఇద్దరూ వ్యవసాయం చేస్తారు. అమ్మ చాలా కష్టపడేది.

మా ఇంట్లో అన్ని కులాల వారినీ సమానంగా చూసేవారు. మేము ఎనిమిది మంది సంతానం. మా అమ్మ చదువు కోలేదు. నాన్న కొద్దిగా చదువుకు న్నారు. కానీ.. సామాజిక అవగాహనతో మమ్మల్ని చదివించారు. అయితే పదో తరగతి పూర్తి కాగానే ఆడపిల్లకు పెండ్లి చేయాలి అని భావించే పల్లెటూరు మాది. నాకూ అలాగే చేయాలనుకున్నారు. అయితే నేను ఒప్పుకోలేదు. స్కూల్ టాపర్ కావడంతో అన్నయ్యలు సపోర్ట్ ఇచ్చి ఇంటర్‌లో చేర్చారు. తర్వాత ఖమ్మంలో మా అన్నయ్య ఇంట్లో ఉండి అక్కడే డిగ్రీ చేశాను. మళ్ళీ ఇంటికి వెళితే పెండ్లి చేస్తారని అటునుంచి అటే స్నేహితులతో కలిసి హైదరాబాద్ వెళ్ళి పీజీకి ఎన్‌ట్రన్స్ రాశాను. మా ఊరి నుంచి ఎంట్రన్స్ రాసిన వారిలో యూనివర్సిటీలో సీటు వచ్చింది నాకొక్కదానికే. దాంతో ఊళ్ళో అందరూ మెచ్చుకున్నారు. దాంతో అమ్మానాన్నలు గర్వపడ్డారు. నేను ధైర్యం చేసి ఇంటికి వెళ్ళి డబ్బులు తెచ్చుకుని పీజీ పొలిటికల్ సైన్స్‌లో చేరాను. అలా మా కుటుంబంలో ఉన్నత విద్యను చదవిన మొదటి ఆడపిల్లను నేనే.

టీచింగ్‌వైపుకు ఎందుకు వచ్చారు?

పీజీ పూర్తి చేసిన తర్వాత బ్యాంక్ ఉద్యోగం కూడా వచ్చింది. కానీ ఆ టేబుల్ వర్క్ చేయడానికి మనసు అంగీకరించలేదు. ఎమ్‌ఫిల్‌లో చేరాను. తర్వాత 'మహిళా నాయకత్వం' అనే అంశంపై పీహెచ్‌డీ చేశాను. ఎప్పటికైనా అవినీతి ఉండని జాబ్ చేయా లనుకున్నాను. అప్పట్లో అలాంటి జాబ్ టీచింగ్. దాంతో ఇక టీచింగ్ చేయాలని నిర్ణయించుకున్నాను. ఈ వృత్తిలోకి వచ్చిన తర్వాత యంగ్ టీచర్, బెస్ట్ టీచర్ అవార్డు తీసుకున్నాను. 2002లో ప్రొఫెసర్‌గా, తర్వాత ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్‌గా బాధ్యతలు నిర్వహించాను.

మరి యాక్టివిస్టుగా ఎలా మారారు?

విద్యార్థినిగా లేడిస్ హాస్టల్ వార్డెన్‌గా బాధ్యతలు చూసేదాన్ని. అక్కడే అనేక విద్యార్థి సంఘాలతో పరిచయాలు ఏర్పడ్డాయి. మా హాస్టల్లో పని చేసే వర్కర్లు ఉండే బస్తీలకు వెళ్ళి వాళ్ళకు అక్షరాలు నేర్పించేవాళ్ళం. యూనివర్సిటీలో ఏ అన్యాయం జరిగినా వ్యతిరేకించేవాళ్ళం. సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాటం చేసేవాళ్ళం. జెండర్ సమస్యపై, సేవ్ గర్ల్ చైల్డ్ లాంటి ఎన్నో కార్యక్రమాలు చేశాం. ఉమెన్స్ స్టడీ సెంటర్ డైరెక్టర్‌గా మరెన్నో కార్యక్రమాలు చేశాం. ముఖ్యంగా అమ్మాయిలకు లీగల్, సోషల్ కౌన్సెలింగ్ ఇచ్చేవాళ్ళం.

మీదీ కులాంతర వివాహమే కదా, ఏమైనా సమస్యలు ఎదుర్కొన్నారా?

సమస్యలేమీ లేవు. మా వారి పేరు శివాజీ. ఆయన నాతో పాటు పీహెచ్‌డీలో చేశారు. దండలు కూడా మార్చుకోకుండా రిజిష్టర్ ఆఫీస్‌కు వెళ్ళి సంతకాలు పెట్టి వచ్చేశాం. పెద్దలు మాత్రం రిసెప్షన్ ఏర్పాటు చేశారు. ఆయనా లెక్చరర్‌గా చేసేవారు. అది మానేసి ప్రస్తుతం 'సర్వ్' అనే సోషల్ ఆర్గనైజేషన్‌లో పని చేస్తున్నారు. గ్రామాల్లో దళితులు, చెంచుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు. మాకు ట్రిపులెట్ బేబీస్. ముగ్గురు బాబులు. ప్రస్తుతం ఇంటర్ పూర్తి చేసి పై చదువులకు సిద్ధంగా ఉన్నారు.

ఇన్ని బాధ్యతలు నిర్వర్తించారు. మీరెప్పుడైనా జెండర్ సమస్యను ఎదుర్కొన్నారా?

నేను స్ట్రాంగ్. అందుకే నా జోలికి ఎవ్వరూ రారు. అయితే యూనివర్సిటీలో జెండర్ సమస్యలు చాలా ఉన్నాయి. వీటిపై కచ్చితంగా పని చేసేవాళ్ళం. ఇప్పటికీ చేస్తున్నాం.

# విద్యా ప్రయివేటీకరణ

కాశ్మీర్‌ను రావణకాష్టం చేయడానికి బీజేపీ సర్కారుకు ఓటేసిన రెండు తెలుగు రాష్ట్రాల పాలక పార్టీలూ ప్రభుత్వాలూ తాజాగా విద్యా ప్రయివేటీకరణకు తెరలేపాయి. ప్రస్తుతం పేదలకు ఉన్న అత్తెసరు అవకాశాలను అటు ఏపీ ప్రభుత్వం, ఇటు తెలంగాణ సర్కారు అందకుండా చేస్తున్నాయి. ఇప్పటికే విద్యా ఆరోగ్య రంగంలో ప్రయివేటీకరణ నేపథ్యంలో సామాన్య ప్రజలు అష్టకష్టాలు ఎదుర్కొంటున్న సంగతి తెలుసు. నిరుపేద విద్యార్థులకు చదువుకునే పరిస్థితులు దుర్లభం అవుతుండగా, మరోవైపు ఆరోగ్యం గాల్లో దీపంలా మారింది. దశాబ్దాలుగా ఆయా ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యను ప్రోత్సహించ కుండా ప్రయివేటుకు పెద్దపీట వేస్తున్నాయి. ఈ తరుణంలో సమాజంలో 90శాతంగా ఉన్న సామాన్య పిల్లలకు చదువు గగన కుసుమమే అవుతున్నది. అందని మానిపండుగా మారింది.

ఇప్పటిదాకా పాఠశాలలు, కాలేజీలకే పరిమితమై ప్రయివేటీకరణ సాగగా, ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లోని పాలకపార్టీలైన టీఆర్ఎస్, వైసీపీ ప్రభుత్వాల విధానాల నేపథ్యంలో ఏకంగా ప్రయివేటు విశ్వవిద్యాలయాలే కొలువు దీరనున్నాయి. దీంతో నిరుపేద విద్యార్థులకు చదువుకోవడానికి గల అవకాశాలూ పరిస్థితులూ కృశించిపోతున్నాయి. అలాగే చదువును ఖరీదు చేయగలిగిన ఉన్నత వర్గాలకే విద్య అందనుంది. విద్యావ్యవస్థను గాడిన పడేస్తానని, దారిలో పెడతానంటూ గాంభీర్యం మాటలు చెప్పిన టీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్, తొలుత బడ్జెట్‌లో విద్యారంగానికి దాదాపు 10శాతం నిధులు కేటాయించారు. అయితే ఈ కేటాయింపులు గత ఏడాదిలో ఆరుశాతానికే పరిమితం కావడం గమనార్హం. దీనిని ప్రశ్నిస్తే, ప్రభుత్వ ప్రాధాన్యతలు మారాయంటూ మళ్లీ దాటవేత మాటలు చెప్పుకుంటూ వస్తున్నారు. రేషనలైజేషన్ ద్వారా పిల్లలు లేరనే సాకుతో రాష్ట్రంలో దాదాపు 4వేలకుపైగా స్కూళ్లను మూసేసారు. రాష్ట్రంలో జూనియర్ కాలేజీలు ప్రభుత్వరంగంలో 404 ఉంటే, ప్రయివేటులో 1700 ! ఇకపోతే 14 ఇంజినీరింగ్ కాలేజీలు ప్రభుత్వానివి కాగా, 180 ప్రయివేటుకు చెందినవి ఉన్నాయి!! ప్రస్తుతం ప్రభుత్వ పర్యవేక్షణలో 15 విశ్వవిద్యాలయాలు పనిచేస్తున్నాయి. తాజాగా టీఆర్ఎస్ సర్కారు అసెంబ్లీలో బిల్లుపెట్టి మరీ ప్రయివేటు.

IN THE COURT OF MOTOR ACCIDENT CLAIM TRIBUNAL CUM IV ADDL. DISTRICT JUDGE :: MAHABUBNAGAR
O.P.No.412 of 2022
Between:
Polapally Shanakaramma ...Petitioner
And
V.Shyam Sundhar Reddy and other ...Respondent
NOTICE
To,
V.Shyam Sundhar Reddy S/o Narayana Reddy, Aged : Major, Owner cum Driver of AP 09 CM 0678, R/o H.No.2-169, Peddahudem, Sirisanagandla, Nalgonda ...Respondent No.1
Take notice that the above O.P. filed for compensation under section 166 of M.V.Act 1988 against you and another and it is posted on 19/04/2024 for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Court on 19/04/2024 at 10:30 AM the petition will be decided ex-party.
"By the order of the Court"
Mahabubnagar
Date: 23-03-2024
Sd/- G.Karthik B.Tech., LL.B., Advocate, H.No.7-4-5/2, Venkateshwara Colony, Mahabubnagar.Cell: 9989629394

IN THE COURT OF MOTOR ACCIDENT CLAIM TRIBUNAL CUM IV ADDL. DISTRICT JUDGE :: MAHABUBNAGAR
O.P.No.411 of 2022
Between:
Arukonda Manoj U/g of Arukonda Satyanarayana ...Petitioner
And
V.Shyam Sundhar Reddy and other ...Respondent
NOTICE
To,
V.Shyam Sundhar Reddy S/o Narayana Reddy, Aged : Major, Owner cum Driver of AP 09 CM 0678, R/o H.No.2-169, Peddahudem, Sirisana gandla, Nalgonda ...Respondent No.1
Take notice that the above O.P. filed for compensation under section 166 of M.V.Act 1988 against you and another and it is posted on 19/04/2024 for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Court on 19/04/2024 at 10:30 AM the petition will be decided ex-party.
"By the order of the Court"
Mahabubnagar
Date: 23-03-2024
Sd/- G.Karthik B.Tech., LL.B., Advocate, H.No.7-4-5/2, Venkateshwara Colony, Mahabubnagar.Cell: 9989629394

# నేటి నుంచి తొగర్రాయి శ్రీ వేణుగోపాల స్వామి

## వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాలు వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

### ఆలయ చైర్మన్ అమరనాయిని వెంకటేశ్వరరావు





కోదాడ, మేజర్‌న్యూస్ : తొగర్రాయి గ్రామంలోని శ్రీ సంతాన వేణుగోపాలస్వామి వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాలు నేటి నుంచి 30వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ అమరనాయిని వెంకటేశ్వరరావు తెలిపారు. ఉత్సవాల వాల్ పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. 24 ఉదయం మామిడి తోరణాల అలంకరణతో వేడుకలు ప్రారంభమవుతాయన్నారు. ఉత్సవమూర్తులకు నవ కలశ పంచామృతాభిషేకం, నూతన పట్టు వస్త్రాలంకరణ, సాయంత్రం విశ్వక్సేన పూజ, పుణ్యావవచనం, దీక్షాధారణ, దేవతా ఆహ్వానం గరుడపట ఆదివాసం జరుగుతుందన్నారు. వైస్ చైర్మన్ యాదా వెంకటేశ్వర్లు, అర్చకులు ముడుంబ విష్ణువర్ధనాచార్య, గ్రామస్తులు లిక్కి వెంకటయ్య, నందుల లక్ష్మీనర్సింహ శాస్త్రి, యాదా హనుమంతరావు, గుండపునేని ప్రభాకర్ రావు, కాసాని పుల్లయ్య, బాలెబోయిన రామారావు, సింగరయ్య, ఏడుకొండలు పాల్గొన్నారు.

# "ప్రధాన మంత్రి పసల్ బీమా యోజన" పథకం రాష్ట్రంలో అమలు కావడంలేదు

### - పాశం భాస్కర్

భువనగిరి మేజర్‌న్యూస్ః కేంద్రప్రభుత్వం నరేంద్రమోడి నాయకత్వంలో రైతులకు అనావృష్టి,అతివృష్టి ఏర్పాడినప్పుడు రైతులను ఆదుకోవడం కోసం"ప్రదానమంత్రి పసల్ బీమా యోజన"పథకంను తీసుకువస్తే,తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం దానిని అమలు చేయక రైతులను అనేక ఇబ్బందులకు గురిచేస్తుందని జిల్లా బిజెపి అధ్యక్షులు పాశం బాస్కర్ ఆవేదన వ్యక్త పరిచినారు.ఈ సందర్భంగా మండల పరిదిలోని హన్మపురం గ్రామములోని రైతులతో కలసి వారి వేసిన వరి పంటను ఎండిపోవడంను పరిశీలించినారు.రైతులు ఆపదలో ఉన్నప్పుడు ఆదుకునే పథకంను కేవంత్‌రెడ్డి ప్రభుత్వం అమలు చేయకపోవడంతో రైతులు ఆరుగాలం కష్టంచేసిన పండించిన వరి పంట ఎండిపోవడం చాలా భాదకరం అని అన్నారు.ఈ పథకంను అమలు చేస్తే ఎక్కడ మోడికి మంచి పేరు వస్తుందోనని అమలు చేయడంలేదని వాపోయారు.రైతులకు విపత్తులు జరిగినప్పుడు ఈలాంటి పథకాలు అవసరం అవుతాయని అన్నారు.ఈ కార్యక్రమములో గ్రామ శాఖ అధ్యక్షులు చీర్క సురేశ్‌రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రదాన కార్యదర్శి పడమటి జగన్‌మోహన్‌రెడ్డి,జిల్లా ప్రదాన కార్యదర్శి యేనం శివకుమార్,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పకీర్ రాజేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు శ్యామ్ సుందర్‌రెడ్డి,పట్నం శ్రీను, నాగు వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# పార్లమెంట్ ఎన్నికలలో ప్రజాశాంతి పార్టీ పోటీ చేస్తుంది

### కేఏ.పాల్



నల్లగొండ టౌన్, మేజర్‌న్యూస్ : రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో ప్రజా శాంతి పార్టీ అన్ని స్థానాలకు పోటీ చేస్తుందని ప్రజా శాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ.పాల్ తెలిపారు. శనివారం స్థానిక మనోరమ హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇప్పటికే ప్రజాశాంతి పార్టీ తరపున సినీ నటుడు బాబు మోహన్ పూర్తి చేస్తున్నారని మిగతా సీట్లకు అభ్యర్థులను ఖరారు చేస్తామన్నారు. రాష్ట్రంలో బిజెపి బీఆర్ఎస్ పార్టీలు పూర్తిగా భూస్థాపితం అయ్యాయని కాంగ్రెస్ పార్టీ కూడా భూస్థాపితం అయితే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ఒక్కసారి ప్రజాశాంతి పార్టీకి అవకాశం ఇస్తే తిరుగులేని అభివృద్ధి చేస్తామన్నారు బిజెపి ప్రభుత్వం కేంద్రంలో అవినీతి అక్రమాలకు పాల్పడుతుందని దేశ సంపదలను అంబానీలకు దోచిపెడుతుందని తీవ్రంగా విమర్శించారు. నల్గొండ జిల్లా అభివృద్ధి పై బిఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు అబద్ధపు మాటలు చెపుతున్నారు అని అన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు అమలు కాలేదని రేవంత్ రెడ్డి వచ్చి నన్ను చాలా సార్లు కలిశారనీ తెలిపారు. తెలంగాణ ప్రజలకు నీటి సమస్య తీవ్రంగా ఉంది. అని కరెంటు కోత కూడా ఉందని ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. నల్గొండ నుండి లోక్ సభకు ప్రజా శాంతి పార్టీ పోటీలో ఉంటుందన్నారు.

# తెలంగాణ జర్నలిస్టు యూనియన్ డైరీని ఆవిష్కరించిన ఎమ్మెల్యే



భువనగిరి మేజర్‌న్యూస్ః కాంగ్రేస్ ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించే ప్రభుత్వం అని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. యాదాద్రిభువనగిరి జిల్లా తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ఆద్యక్షులు షానూరు బాబా ఆద్వర్యంలో పలువురు జర్నలిస్టుల అద్వర్యంలో ఎమ్మెల్యే ఆవిష్కరించారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాటలాడుతు అన్ని వర్గాల ప్రజలకు కేవలం కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సాధ్యమౌతుందని తెల్పారు.జిల్లాలోని జర్నలిస్టులకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమములో యాదగిరిగుట్ట మండల అద్యక్షులు చిమ్మని రాజు తదితరులు పాల్గోన్నారు.

# ఇంటింటికి తాగు నీరు అందించాల్సిన భాద్యత గ్రామస్థాయి అధికారులదే

### ఎంపీపీ యాతాకుల జ్యోతి మధు బాబు

నడిగూడేం,మేజర్‌న్యూస్: ఇంటింటికి తాగు నీరు అందించాల్సిన భాద్యత గ్రామస్థాయి అధికారులదే అనీ ఎంపీపీ యాతాకుల జ్యోతి మధు బాబు అన్నారు.శనివారం మండల పరిషత్ కార్యాలయం లో నిర్వహించిన సర్వ సభ్య సమావేశం లో ఆమే మాట్లాడారు.గ్రామాల్లొ నీటి ఎద్దడి లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.గ్రామాల్లొ బోరింగులు,ఓవర్ హెడ్ ట్యాంకులను అధికారులఉ పర్యవేక్షించాలన్నారు.ప్రత్యేక అధికారులు నీటి ఎద్దడి నివారణ కు చర్యలు చేపట్టాలన్నారు.సీజనల్ వ్యాధులు ప్రభలకుండా ఆరోగ్య శాఖ అధికారులు




చర్యలు చేపట్టాలన్నారు.గ్రామాల్లొఆరోగ్య కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో జడ్పీటీసి బాణాల కవిత నాగరాజు,తాసిల్దార్‌హేమా మాలిని,ఎంపిడిఓ ఇమామ్,వైస్ ఎంపీపీ బడేటి వెంకటేశ్వర్లు,ఎంపీటీసీలు పల్లా నర్సిరెడ్డి,గార్లాపాటి మాలతి శ్రీనివాస్ రెడ్డి,గుండు శ్రీనివాస్, ప్రత్యేక అధికారులు, పంచాయితీ కార్యదర్శులు ఉపాధి హమీ సిబ్బంది పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం




రామన్నపేట, మేజర్‌న్యూస్ : రామన్నపేట లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లైన్స్ చార్టర్ ప్రెసిడెంట్ యానల కృష్ణారెడ్డి పాల్గొని మాట్లాడారు. అన్ని దానాల కన్న రక్తదానం గొప్పదని 18 సం"లు దాటిన వ్యక్తులు రక్తదానం చేసి ప్రమాద స్థితిలో ఉన్న ఉన్నవారి ప్రాణాలు కాపాడాలని, ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఎం మల్లయ్య, లైన్స్‌క్లబ్ అధ్యక్షులు సంజీవరెడ్డి, లైన్స్‌క్లబ్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ పనకంటి భాస్కర్ రావు, ఇంద్రసెనారెడ్డి, గాలయ్య, సూర్య నారాయణ, గోవర్ధన చారి, గుత్తా నర్సిరెడ్డి, విజయనందం, సుందరాం, క్లబ్ మెంబెర్స్ అనంత రెడ్డి, యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కండువా కప్పుకున్న బిఆర్ఎస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని గానుగుబండ గ్రామంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు జటంగి రమేష్ పార్టీకి రాజీనామా చేసి గానుగుబండ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బోర జలంధర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.ఈ సందర్భంగా జటంగి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినా 100 రోజులలోనే ఆరోగ్య శ్రీ 10 లక్షల బీమా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఉచిత విద్యుత్ 500 కే గ్యాస్ సిలిండర్ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితుడునై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నానని అన్నారు. రానున్న ఎంపీ ఎన్నికల్లో ఐకమత్యంతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో పనిచేసి కాంగ్రెస్ మెజార్టీతో గెలుపొందుటకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ మహిళా అధ్యక్షురాలు మట్టపల్లి కాలమ్మ, వెంకన్న, యూత్ అధ్యక్షులు పంజాల సంతోష్, మాజీ వార్డు మెంబెర్ వీరబోయిన పద్మ లింగయ్య, తీగల శ్రీను, జక్కుల వెంకన్న, పులి ముత్తయ్య, జటంగి మహేష్, గుండగాని వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# రసాయన పరిశ్రమలను తరలించాలి

## నాలాలు, బహిరంగ ప్రదేశాలలో ఘాటైన వాసనలు

## కలుషితమవుతున్న బొరుబావులు

## ప్రజలు అనారోగ్యానికి గురవుతున్న

## పట్టించుకోని అధికారులు



బీబీనగర్, మేజర్‌న్యూస్ ః మండలకేంద్రంలోని రసాయన పరిశ్రమలను దూరంగా తరలించాలని సామాజిక వెత్త, బీఆర్ఎస్ నాయకులు సామల ప్రవీన్ రెడ్డి పరిశ్రమ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. శనివారం సూర్య దిన పత్రికతో మాట్లాడుతూ మండల కేంద్రంలోని ఎమ్ఎస్ఎన్, శ్రీయామ్ పరిశ్రమల యాజమాన్యం నిబంధనలకు విరుద్దంగా వ్యవహరిస్తూ వ్యర్థ కాలుష్యాన్ని భూగర్భ జలాల్లోకి,రాత్రి పూట గాలిలోకి వదులుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయని ఆవేధన వ్యక్తం చేశారు.రసాయన వ్యర్థ జలాల్లో విష రసాయనాలు ఉండడం వలన నీరు కలుషిత మవుతుందని అంతే కాకుండా ఘాటైన దుర్వసన వెదజల్లుతుండటంతో ప్రజలకు ఇబ్బందిగా మారాయని తెలిపారు.పరిశ్రమల యాజమాన్యం నిల్వ చేసుకున్న వ్యర్థ జలాలను గుట్టు చప్పుడు కాకుండా రాత్రి సమయల్లో పరిశ్రమలోని బొరుబావిలోకి,బహిరంగా ప్రదేశాలలో వదలడం వనల ఉదయం స్థానిక ప్రజలు బొరు వేస్తే చాలు దుర్వసనతో కూడిన నీరు బయటకు వస్తుందని,దానితో ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని తెలిపారు.ఇంత ప్రమాద కరంగా ఉన్న పరిశ్రమలను అధికారులు తరలించకపోగా పూర్తిగా పట్టించుకోకపోవడం భాదాకరం అన్నారు.ఇప్పటికైన ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు స్పందించి రసాయన పరిశ్రమలపై చర్యలు తీసుకొని వెంటనే తరలించాలని డిమాండ్ చేశారు.లేదంటే రాబోయే రోజుల్లో ప్రజలతో మమేకమై పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపడతామని తెలిపారు.

# కార్మికులంతా ఐక్యమై కేంద్రంలోని బీజేపి ప్రభుత్వాన్ని ఓడించాలి

## సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : 2014లో కేంద్రములో బీజేపీ అధికారంలోకి రాక ముందు, మెకిన్ ఇండియా, భేటీ బచ్చావో, నల్ల డబ్బు వెలికి తీసి ప్రతీ పేదల ఖాతాలో 15లక్షల రూపాయలు జమ చేస్తాననీ, వీదేశి వస్తువుల బహిష్కరణ, అవినీతి అంతం చేస్తాననీ వాగ్దానం చేసి, అధికారము లోకి వచ్చిన మోది సర్కార్ చేసిన వాగ్దానం తుంగలో తొక్కి ప్రజల మధ్యన మత ప్రాతిపదికన చీల్చి మత ఘర్షణలను పెంచుతుందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు.దేశ వ్యాప్తంగా ఉన్న 20కోట్ల మంధి సంగటీత హమాలీ వర్కర్స్ మోదీ వచ్చిన తర్వాత ఉపాధి కోల్పోయారని నెమ్మాది తెలిపారు. గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు, పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని నెమ్మాది కోరారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ అధ్యక్షా వహించగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం రాంబాబు శ్రామిక మహిళా కన్వీనర్ చెరుకు యాక లక్ష్మీ,, వజ్జే సైధయ్య, అవిలయ్య, బాబు, సింగిల్ రావు, యాదగిరి, వెంకటేశ్వర్లు, వెంకన్న, జానికి రాములు తదితరులు పాల్గోన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నడిగూడేం,మేజర్‌న్యూస్:మండల కేంద్రంలో 11కెవి విద్యుత్ కేంద్రంలొ మరమత్తుల కారణంగా నేడు ఆదివారం ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతుందని ఏఈ సైదా తెలిపారు.ఈవిద్యుత్ అంతరాయనికి పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు.

# 29న శ్రీశ్రీశ్రీ భవాని రామలింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు, రథోత్సవం



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం వెంకటంపేట గ్రామంలో శ్రీ శ్రీశ్రీ భవాని రామ లింగేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు మాజీ సర్పంచ్ జితేందర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ డి.రమణారావు, కమిటీ సభ్యులు తెలిపారు. 24 ఆదివారం ప్రారంభమైన ఉత్సవాలు, 29 శుక్రవారం రథోత్సవంతో ముగుస్తాయని ఆయన అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో భజనలు కోలాటాలు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

# వెంకటేష్ మృతి పత్రిక రంగానికి తీరని లోటు

## ఎంపీపీ భవాని పవన్ కుమార్




చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండల కేంద్రానికి చెందిన పీఠం వెంకటేష్ (ఆంధ్రజ్యోతి రిపోర్టర్) అకాల మృతి పత్రికా రంగానికి తీరని లోటనీ ఎంపీపీ కొండూరు. భవాని పవన్ కుమార్ అన్నారు. శనివారం చింతపల్లి మండల కేంద్రంలోనీ స్వగృహంలో ఏర్పాటు చేసిన పార్థివ దేహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కుటుంబ సభ్యులకు అంత్యక్రియల కోసం రూ.5000 ఆర్థిక సాయం అందించారు. సమాజం పట్ల అన్ని విషయాలు తెలిసినటువంటి వ్యక్తి అకస్మాత్తుగా మృతి చెందడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. నివాళులు అర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణ్, కీష్టరాయినిపల్లి ఎంపీటీసీ సభ్యులు దొంతం వెంకట నరసింహారెడ్డి, డిసిసి అధికార ప్రతినిధి ముచ్చర్ల యాదగిరి, తలారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# బీజేపీ మండల ప్రధాన కార్యదర్శిగా కడెం పాండు



బీబీనగర్,మేజర్,న్యూస్ః బీబీనగర్ మండల బీజేపీ పార్టీ ప్రధాన కార్యదర్శిగా మండలంలోని కొండమడుగు గ్రామానికి చెందిన కడెం పాండును నియమించారు.ఈ సందర్భంగా కడెం పాండు మాట్లాడుతూ నియోజకవర్గంలో బీజేపీ పార్టీ అభివృద్ధికి,రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించడానికి కృషి చేస్తానని తెలిపారు.తెలంగాణ వ్యాప్తంగా బీజేపీ గెలుస్తుందని,బీఆర్ఎస్,కాంగ్రెస్ విఫలం అవ్వడం వలన అందరూ బీజేపీ వైపు చూస్తున్నారని,రాబోయే రోజుల్లో బీజేపీలో భారీగా చేరికలు జరగబోతున్నాయని తెలిపారు.తన నియమాకానికి సహకరించిన బీజేపీ మండల అధ్యక్షుడు ఎంజమూరి ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# నిరుపేద కుటుంబానికి 10వేల రూపాయల ఆర్థిక సహాయం

## కూనూరు సాయి కూమార్ గౌడ్

రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని బోగారం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన జెల్ల అండాలు గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, ప్రముఖ వ్యాపారవేత్త కూనూరు సాయి కుమార్ గౌడ్ 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు అండాలు మృత దేహాన్ని సందర్శించి మృత దేహంపై పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి, రూ10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మద్దేపురి ఐలయ్య, ఎంపీటీసీ భర్త గోగు సత్తయ్య యాదవ్, మాజీ సర్పంచ్ లు గంపల రామచంద్రారెడ్డి, రాపోలు బలరాం, కూనూరు రాజు, కడారి దేవుడు, రచ్చ ఆనంద్, జెల్ల యాదగిరి, జెల్ల శ్రీనివాస్, కందగట్ల రాహుల్, రఘురాములు, కోడి పాండు, లింగయ్య పాల్గొన్నారు.

# గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా చూడాలి

## ఎంపీపీ యలకబిందు



మునగాల,మేజర్‌న్యూస్:గ్రామాల్లొ నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా గ్రామ స్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ ఎలక బిందు అన్నారు.శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం లో సాధరణ సర్వ సభ్య సమావేశం లో ఆమె మాట్లాడారు.గ్రామాల్లొ పెండింగ్ లొ ఉన్న పనులను పూర్తి చేయాలన్నారు.సీజనల్ వ్యాధులు ప్రభలకుండా ఆరోగ్య శాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాల్లొఆరోగ్య కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలన్నారు.ఈ సమావేశం లో జడ్పీటీసీ ప్రమీల శ్రీనివాస్ ఎంపిడిఓ దీన్ దయాళ్ రమేష్,తహసిల్దార్ ఆంజనేయులు , వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చిపాపయ్య,ఎంపీటీసీలు పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోషన్ పక్వాడ కార్యక్రమములో పాల్గోన్న సిడిపిఓ



భువనగిరి మేజర్‌న్యూస్ఃభువనగిరి పట్టణంలోని ఠాగూర్ రోడ్డులో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో పోషన్ పక్వాడ కార్యక్రమమును అంగన్వాడీ టీచర్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిధిగా సిడిపిఓ పాల్గోని తల్లులకు,గర్భిణీలకు,స్త్రీలకు సలహలను,సూచనలను ఇచ్చారు.నార్మల్ డెలివరీలు కేవలం ప్రభుత్వ ఆసుపత్రులలోనే జరుగుతున్నాయని తెల్పారు.పుట్టిన పాపకు వెంటనే తల్లి ముర్రు పాలను ఇవ్వాలని అందులో రోదనీరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని తెల్పారు.పౌష్టికాహరంను అందించాలని కోరారు.ప్రీ స్కూల్‌కు సంబందించిన వివరాలను అవగాహన కల్పించారు.అందుకు తల్లులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమములో అంగన్వాడీ టీచర్లు,ఏఎన్ఎం,ఆశాలు,తల్లులు పాల్గోన్నారు.

# అంతర్జాతీయ ఎడ్యుకేషన్ ఫెయిర్‌కు అపూర్వ స్పందన



సోమాజిగూడ/మేజర్ న్యూస్:ఓరియంట్ స్పెక్ట్రా అధ్వర్యంలోఅంతర్జతీయ

ఏడ్యుకేషన్ ఫెయిర్ కు అపూర్వ స్పందన లభించింది హైదరాబాద్ లోని తాజ్ డెక్కన్ హోటల్ లో ఒక రోజు ఎడ్యుకేషన్ ఫెయిర్ ఎర్పాటు చేసారు ఈ సందర్భంగా ఓరియంట్ స్పెక్ట్రా మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ విదేశాల్లో చదువుకోవాలి అనే విద్యార్థులకు ఇ వేదిక చక్కని అవకాశం అని అన్నారు.వివిధ దేశాల్లోని యూనివర్శిటీలు అందిస్తున్న కోర్సులు, ఫీజులు, హాస్టల్ సదుపాయాలు, ఉద్యోగ అవకాశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.యాభై పైగా విదేశీ యూనివర్సిటీ ల నుంచి ప్రతినిధులు వచ్చారు అని అన్నారు.విద్యార్థులకు విదేశాలకు ఎలా వెళ్ళాలి ఎలా చదువు కోవాలి అనే విషయాలపై అవగాహన కోసం ఈ యొక్క ఎడ్యుకేషన్ ఫెయిర్ నిర్వహించామని ఓరియంట్ స్పెక్ట్రా మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్ గౌడ్ అన్నారు.దళారులను నమ్మి మోసపోవద్దు అని విదేశాలకు వెళ్లే విద్యార్థులు ముందే తగిన జాగ్రత్తలు పాటిస్తే ఏలాంటి ఇబ్బంది ఉండదు అని ఆయన అన్నారు.ఇ ఫేయర్ లో సుమారు పదిహేను వందలు పైగా విద్యార్థులు పాల్గొన్నారు.

## అల్కాపూర్ రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన చేవెళ్ల బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి దంపతులు



హైదరాబాద్, మేజర్ న్యూస్ : మణికొండలోని అల్కాపూర్ కాలనీలో గల రామాలయంలో చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి శ్రీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సంగీతారెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రత్యేక పూజలో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు. ప్రజలందరూ నిత్యం దైవ సేవలో ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు. దేవుని మనస్ఫూర్తిగా నమ్మిన వారికి ఎటువంటి అపదలు రాకుండా ఆ భగవంతుడే కాపాడుతాడు అన్నారు. కొద్ది రోజుల క్రితమే ప్రధాని మోడి చేతుల మీదుగా అయోధ్యలో శ్రీరామ విగ్రహ ప్రతిష్ఠ ఎంతో ఘనంగా నిర్వహించుకున్న విషయం తెలిసిందే అని అన్నారు.

# క్షయ వ్యాధిని అరికడదాం

- నేడే అంతర్జాతీయ క్షయ వ్యాధి దినోత్సవం
- డాక్టర్. విశాల్ కుమార్ చిటికేశి
- కన్సల్టెంట్ క్లినికల్, ఇంటర్వెన్షనల్ పల్మోనాలజిస్ట్,
- కిమ్స్ హాస్పిటల్స్, సికింద్రాబాద్

హైదరాబాద్ మేజర్ న్యూస్: ప్రతి సంవత్సరం మార్చి 24న ప్రపంచ క్షయ (టిబి)వ్యాధి దినోత్సవంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా క్షయ వ్యాధి గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.అవును మనం క్షయ వ్యాధిని అంతం చేయగలం అనే థీమ్ తో ముందుకు వెళ్తున్నారు. ఇప్పటికీ మన దేశంలో ప్రతి రోజూ 1400 మందికి పైగా ఈ వ్యాధి వల్ల మరణిస్తున్నారంటే...ఈ వ్యాధి ఎంత ప్రాణాంతకరమో మనం అర్థం చేసుకోవచ్చు. ఈ వ్యాధికి నివారణ, చికిత్స ఉన్నా...వ్యాధి గురించి సరైన అవగాహన లేకపోవడం వల్ల వ్యాధి నిర్ధారణ, చికిత్సలో,,టిబి సమూల నిర్మూలనలో ఎన్నో అవాంతరాలు ఎదరువుతున్నాయి.ఈ క్షయ వ్యాధి 'మైకోబాక్టీరియం ట్యుబర్కులోసిస్' అనే బ్యాక్టీరియా వల్ల వస్తుంది. ఊపిరితిత్తులు లేదా గొంతు టిబి ఉన్న రోగి దగ్గినప్పుడు లేదా మాట్లాడినప్పుడు వెలుబడే తుంపరలు ఆరోగ్యంగా ఉన్న వ్యక్తి పీల్చినప్పుడు ఈ వ్యాధి వ్యాప్తి చెందుతుంది. టిబి వ్యాధి సాధారణంగా ఊరిపితిత్తులకు సంక్రమిస్తుంది. కొన్ని సార్లు ఈ వ్యాధి మెడ చుట్టూ ఉన్న లింఫ్ గ్రంథులకు (లింఫ్ నోడ్ టిబి), వెన్నెముకకు (స్పైన్ టిబి), మెదడు (టిబి మెనింజైటిస్), గుండెకు, ఎముకలకు మరియు కీళ్లకు ఇలా మన శరీరంలో ఏ అవయవానికైనా రావచ్చు. వ్యాధి నిరోధక శక్తి తక్కువ ఉన్నవారు ఈ వ్యాధి బారిన పడతారు.గత 2 దశాబ్దాలుగా భారతదేశంలో క్షయవ్యాధి సంభవం తగ్గుతోంది. దీనికి విరుద్ధంగా, మల్టీ డ్రగ్ రెసిస్టెంట్ టీబీ సంభవం ముఖ్యంగా కొత్త ప్రారంభంలో టీబీ నిర్ధారణలో పెరుగుతోంది.న్యూక్లియిక్ యాసిడ్ యాంప్లిఫికేషన్ అంటే ్రా ఆధారిత పరీక్షల ఆధారంగా టీబీ మరియు డ్రగ్ రెసిస్టెన్స్ని నిర్ధారించడానికి అందుబాటులో ఉన్న వివిధ రకాల డయాగ్నోస్టిక్ల గురించి వైద్య సోదరులలో కూడా అవగాహన కల్పించాల్సిన అవసరం చాలా ఉంది. ఈ పరీక్షలు చాలా ప్రారంభ దశలో టీబీ నిర్ధారణలో విప్లవాత్మక మార్పులు చేశాయి.చికిత్సా అంశాలలో, బెడాక్విలిన్ మరియు డెలామానిడ్ వంటి డ్రగ్ రెసిస్టెంట్ టిబికి కొత్త ఔషధాల లభ్యత చాలా మంది రోగులకు ఈ వ్యాధి నుండి తక్కువ వ్యవధిలో కోలుకోవడానికి సహాయపడింది.ఊపిరితిత్తుల టిబి



వచ్చిన వారికి దీర్ఘకాలికంగా దగ్గు (రెండు వారాలకు మించి), గళ్ల పడడం, జ్వరం, ఛాతీనొప్పి, ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం, కొన్నిసార్లు దగ్గినప్పుడు రక్తం పడడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఈ లక్షణాలు ఉన్నవారు సరైన సమయంలో సంప్రదిస్తే, వారికి ఛాతి ఎక్రే లేదా సి.టి స్కాన్, గళ్ల పరీక్ష మరియు టిబి రెసిస్టెన్స్ వంటి వివిధ పరీక్షలు నిర్వహించి ఈ వ్యాధిని గుర్తిస్తారు. సరైన సమయంలో వ్యాధి నిర్ధారణ చేస్తే మందులతో ఈ వ్యాధిని వంద శాతం నయం చేయవచ్చు. అయితే ఈ చికిత్స సమయం 6 నెలల వరకు ఉంటుంది. ఈ 6నెలల సమయంలో, పల్మోనాలజిస్ట్ వైద్యుని పర్యవేక్షణలో క్రమం తప్పకుండా మందులను వేసుకోవాలి. కొంత మంది కొన్ని వారాల చికిత్స అనంతరం జ్వరం, దగ్గు వంటి లక్షణాల నుండి ఉపశమనం పొందాక, వైద్యులను సంప్రదించకుండా మందులు వేసుకోవడం మానేస్తారు. ఇలాంటి వారిలో మందులకు లొంగని టిబి (డ్రగ్ రెసిస్టెంట్ టిబి) లేదా టిబి జబ్బు రెండోసారి రావడం, ఊపిరితిత్తులలో దీర్ఘకాలిక సమస్యలు వేధించడం జరగచ్చు.డ్రగ్ రెసిస్టెంట్ టిబి వచ్చిన వారు ద్వితీయ శ్రేణి టిబి మందులు 9 నుండి 24 నెలల వరకు వాడాల్సివస్తుంది. ఈ చికిత్సలో వాడే మందులకు ఒకింత దుష్ప్రభావాలు ఎక్కువ కనుక, తరుచూ రక్త పరీక్షలు,గుండె పరీక్షలు, వినికిడి మరియు కంటి పరీక్షలు చేయాల్సి వస్తుంది. టిబిని త్వరగా గుర్తించడం, 6 నెలల చికిత్స క్రమం తప్పకుండా వాడడం ద్వారా చాలా వరకు ప్రమాదకర డ్రగ్ రెసిస్టెంట్ టిబి పెరగకుండా నియంత్రివచ్చు.మాస్క్ ధరించడం, చేతులను శుభ్రంగా కడుక్కోవడం, దగ్గినప్పుడు లేదా తుమ్మినప్పుడు చేతి రుమాలు అడ్డుపెట్టుకోవడం వంటి జాగ్రత్తల ద్వారా టిబిని అరికట్టవచ్చు. మనమందరం బాధ్యతతో వ్యవహరించి టిబి ని సమూలంగా నిర్మూలిద్దాం.

# అనుములకు సత్కారం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని నందమూరి తారకరామారావు ఆడిటోరియంలో 2022 సంవత్సరానికి గాను అనుమల శ్రీనివాస్ కి కీర్తి పురస్కార ప్రధానం జరిగిందిగత 19 సంవత్సరాలుగా ఉభయ రాష్ట్రాల లో గ్రామీణ ప్రాంతాలలో గ్రంథాలయాల ఏర్పాటుకు విశేషమైన కృషి చేసినందుకు అయ్యంకి వెంకటరమణయ్య స్మారక పురస్కారం పేరు మీదగా ఇచ్చే కీర్తి పురస్కారం ప్రదానం చేశారు.హైదరాబాద్ నాంపల్లిలోని తెలుగు విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో జరిగింది తెలంగాణ రాష్ట్ర జ్యుడీషియల్ డైరెక్టర్ మంగారి రాజేందర్ గారు మరియు విశ్వ విద్యాలయ ఉపకల ఉపకులపతి తంగడ కిషన్ రావు గారు రిజిస్టార్ బట్టు రమేష్ గారు చేతుల మీదుగా సన్మానం జరిగింది.

# ప్రభుత్వ న్యాయవాదికి సన్మానం



సోమాజిగూడ/మేజర్ న్యూస్:రంగారెడ్డి జిల్లా కోర్టు ప్రభుత్వ న్యాయవాదిగా (జిపి) ఇటీవలే బాధ్యతలు స్వీకరించిన వికారాబాద్ జిల్లాకు చెందిన ఎం. రాజ్ కుమార్ ను తోటి (2003 బ్యాచ్, ఎల్లారెడ్డి గూడా లోని పడాల రామిరెడ్డి న్యాయ కళాశాల) న్యాయవాదులు సన్మానించారు. యూసుఫ్ గూడా లో జరిగిన ఈ కార్యక్రమంలో న్యాయవాదులుకర్దాస్ పవన్, ఎం పెంటారెడ్డి, నాయిని రవీందర్ రెడ్డి, జయరాజ్, భాస్కరాచారి, సతీష్, ఇంద్రసేనారెడ్డి, బ్రహ్మనందరెడ్డి, వెంకట్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, దాసరి వేణుగోపాల్, వి. రమణ రెడ్డి, ఎం.రాజేష్ యాదవ్, శ్రావణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మతోన్మాద, కార్పొరేట్లకు వ్యతిరేకంగా పోరాడటమే భగత్ సింగ్‌కు ఘనమైన నివాళి

### డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : మతోన్మాద, కార్పోరేట్ లకు వ్యతిరేకంగా పోరాడటమే భగత్ సింగ్ కు ఘనమైన నివాళి అని డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ అన్నారు. షాహిద్ సర్దార్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 93వ వర్ధంతి సందర్భంగా దళిత హక్కుల పోరాట సమితి (డి హెచ్ పి ఎస్) హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో వారికి నివాళులర్పించినారు. ఈ సందర్భంగా మారుపాక అనిల్ కుమార్ మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఆనాటి ముగ్గురు అమరులు చేసిన త్యాగం ఈ దేశ ప్రజలు మరువలే నిది అలాంటి పోరాటమే ఈరోజు దేశంలో ఉన్న పాలక మతోన్మాద బిజెపి ప్రభుత్వం పైన పోరాడాల్సిన అవసరం ఉందని తెలిపారు. దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులపై ఆదివాసులపై మైనార్టీలపై దాడులను తీవ్రత తరం చేసి రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలు రాస్తున్న బీజేపీపై భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాటాలు నిర్వహించవలసిన అవసరం ఉందని అన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదుల కంటే భయంకరమైనటువంటి మతోన్మాదాన్ని ఈ దేశంలో ప్రేరేపిస్తూ దేశంలో మత చిచ్చు రేపుతున్న మతోన్మాదులను వారి ఆలోచన విధానాలను వారి వల్ల ఈ దేశానికి జరిగేటువంటి నష్టాన్ని ప్రజలందరూ గమనించాలి.ఒకవైపు హిందూ రాష్ట్ర హిందువుల కోసం అని ప్రచారం చేస్తూ దేశమంతగా కార్పొరేటీకరణను వేగవంతం చేయడం హిందుత్వ ఫాసిస్టుల వ్యూహం. అందుకే దేశంలోని సమస్త ప్రజల సంపద కార్పొరేట్ల పరం అవుతుంది. గతంలో ఎన్నడూ లేనంతగా పబ్లిక్ ఆస్తులన్నీ ప్రైవేటీకరణ పేరుతో అమ్మి వేస్తున్నారు. పేరుకే హిందూ దేశం. కానీ హిందూ ప్రజలకు కూడా ఈ దేశ ప్రాకృతిక వనరుల మీద ఎటువంటి అధికారం ఉండదు. ఇవన్నీ పెట్టుబడిదారీ కార్పొరేట్ శక్తుల సంపదను పెంచడానికే తప్ప సాధారణ ప్రజల కోసం కాదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో డి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏ రాజ్ కుమార్, జేరుపోతుల కుమార్, ప్రజానాట్యమండలి సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ, డి హెచ్ పి ఎస్ రాష్ట్ర సమితి సభ్యులు ఎర్రోళ్ల రాజయ్య, మద్దిల దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## 'మీ పేరెంట్స్ ఆపదలో ఉన్నారంటూ కాల్ వస్తే...?!'

ముషీరాబాద్,మేజర్న్యూస్ఃమీ పేరెంట్స్ ఆపదలో ఉన్నారంటూ" –గుర్తు తెలియని వారి నుండి ఫోన్ వచ్చిందా?..వెంటనే ఆందోళన చెందకండి... ఆ విషయం నిజమో కాదో క్రాస్ చెక్ చేసుకోవాలి. ఈ సంఘటన కర్ణాటక హుబ్లీలో జరిగింది.పేరెంట్స్ ఆపదలో ఉన్నారంటూ , పేరెంట్స్ విచారంగా ఉన్న వాయిస్ విన్పించి పోలీసు కస్టడీలో ఉన్నారంటూ చెప్పి ,పరిస్థితుల నుండి బైటపడేందుకు రూ50వేలు చెల్లించాలఅంటూ ఓ యువకుడిని మోసం చేసి సంఘటన వెలుగుచూసింది. మన నగరంలో కూడా ఇలాంటి కాల్స్ వస్తే ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది..ఫేక్ కాల్స్‌ను క్రాస్ చెక్ చేసుకోవాల్సిన అవసరం వుంది. ఫేక్ కాల్స్‌తో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.పోలీసులను ఆశ్రయించాలి.

సూర్య



# బీసీ సంక్షేమ సంఘం జోడోయాత్రకు స్వాగతం పలికిన నాయకులు దుడుకు



నల్గొండ అర్బన్, మేజర్‌న్యూస్ : బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు గవ్వల భరత్ అన్న ఆధ్వర్యంలో బీసీల హక్కుల సాధనకై చేపట్టిన బీసీ జోఢోయాత్ర శనివారం నలగొండకు విచ్చేసిన సందర్భంగా స్థానిక ఎస్‌బిఆర్ గార్డెన్‌లో సమావేశాన్ని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, యువజన సంఘం జాతీయ అధ్యక్షులు గవ్వల భరత్, యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు నీల వెంకటేష్ మాట్లాడుతూ బీసీలకు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అన్ని పార్టీలలో 10 సీట్లు ఇవ్వాలని, అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం 56 కులాలకు 56 ఫెడరేషన్ ఏర్పాటు చేయాలని, బీసీ విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, అదేవిధంగా కేంద్రంలో బీసీలకు ప్రత్యేకంగా మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని, కులగణన చేపట్టాలని, ఉద్యోగులకు పదోన్నతులలో రిజర్వేషన్లు కల్పించాలని, క్రిమి లేయర్ విధానం తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి, విద్యార్థి సంఘ రాష్ట్ర అధ్యక్షులు జిల్లపెల్లి అంజి, సంక్షేమ సంఘం నందగోపాల్, యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మునస ప్రసన్న కుమార్, ప్రధాన కార్యదర్శి మల్లె పోయిన సతీష్, సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు బక్కతట్ల వెంకన్న యాదవ్, ఖదీర్ పాషా, సింగం లక్ష్మీనారాయణ, గుండు వెంకటేశ్వర్లు, భరత్, వల కీర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం అభ్యర్ది ఎండీ జహంగీర్‌ను గెలిపించండి



భువనగిరి మేజర్‌న్యూస్ఃరానున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా భువనగిరి పార్లమెంట్ నుండి సిపిఎం నుండి పోటి చేస్తున్న నన్ను అభ్యర్ది ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని,బిజెపి మతోన్మాద నాయకులకు ఓటు ద్వార తగిన బుద్ది చెప్పాలని కోరారు.భువనగిరి మండల జనరల్ సమావేశం మండల కార్యవర్గ సభ్యులు పల్లెర్ల అంజయ్య అద్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశంనకు ముఖ్య అతిధిగా సిపిఎం పార్లమెంట్ అభ్యర్ది ఎండీ జహంగీర్ పాల్గోన్ని మాటలాడుతు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశ సంపదను మొత్తం అదాని,అంబాని లాంటి వారికి దోచిపెడుతుందని అన్నారు.మరో పక్క ప్రజలపై ధరల మోతను మోపుతు ,వారి జీవితాలతో ఆటలాడుకుంటుందని ఆవేదన వ్యక్తపరిచినారు.గత 10సంవత్సరాల కాలంలో ప్రజల మద్య మతఘర్షనలను సృష్టించినదని తెల్పారు.రాజ్యాంగం ద్వార ప్రజలకు అందిన హక్కులను దెబ్బతీయాలని చూస్తుందని అన్నారు.అనంతరం రాష్ర్ట కమీటి సభ్యులు కొండమడుగు నరసింహ మాటలాడుతు భువనగిరి పార్లమెంట్ నుండి సిపిఎం అభ్యర్దిగా ఎండీ జభంగీర్‌కు అత్యధిక మోజార్టితో గెలిపించాలని కోరారు. గత 35 సంవత్సరాలుగా అభ్యర్ది ఎర్ర జెండాను పట్టుకుని పేద ప్రజల సమస్యల పట్ల నిత్యం పోరాటాలను నిర్వహించారని తెల్పారు. ఈ కార్యక్రమములో మాటూరి బాలరాజు, వీర్లపల్లి ముత్యాలు,దయ్యాల నరసింహ, ఎదునూరి మల్లేశం, కొండ అశోక్, సిలివేరు ఎల్లయ్య, పాండాల మైసయ్య, వెంకటేశ్ తదితరులు పాల్గోన్నారు.

# పదవ తరగతి మెమో పై ఎస్ఐకు పిర్యాదు

మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కిష్టాపురం గ్రామానికి చెందిన చేపూరి విగ్నేష్ కుమార్ కిష్టాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పూర్తి చేశారు. కానీ అనివార్య పరిస్థితుల్లో గత వారం రోజుల క్రితం వెలిమినేడు నుండి నల్గొండకు వెళ్లే దారిలో తన పదవ తరగతి మెమో పోగొట్టుకున్నాడు. పై చదువుల కొరకు పదో తరగతి మెమో ఎంతో ఉపయోగపడుతుంది కాబట్టి దర్యాప్తు చేసి న్యాయం చేయాలని శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఐ చందా వెంకటేశ్వర్లుకు పిర్యాదు చేశారు.

# పెంచిన టెట్ ఫీజును తక్షణమే తగ్గించాలి

## బిఆర్ఎస్ జిల్లా యూత్ నాయకుడు మట్టిపల్లి వెంకట్



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం పెంచిన టెట్ ఫీజును తక్షణమే తగ్గించాలి బిఆర్ఎస్ జిల్లా యూత్ నాయకులు మట్టిపల్లి వెంకట్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో విలేకరుల సమక్షంలో మాట్లాడు తూ గత రాష్ట్ర ప్రభుత్వం ఫీజు ఒక పేపర్ 200, రెండవ పేపర్ రాస్తే 300 వుండేదని కానీ ఇప్పుడు వున్న ప్రభుత్వం 1000రూపాయలు రెండవ పేపర్ రాస్తే 2000 రూపాయలు పెంచడం పేద మధ్య తరగతి విద్యార్థుల పై బారం మోపడం దుర్మార్గమని ఆయన అన్నారు.అదే విధంగా 11 జిల్లాలోనే పరీక్ష నిర్వహిస్తా మనడం సరైంది కాదని, అలా నిర్వహిస్తే విద్యార్థులకు బారం మరింత పడుతుందని తక్షణమే ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని 33జిల్లా లో పరీక్ష ను నిర్వహించి పెంచిన ఫీజులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో అభ్యర్థుల తో కలిసి ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో షేక్ శాబుద్దిన్,కుంట మధు,పరాల సతీష్ మల్లేష్, కోమరమల్లు నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నిస్తే బదిలీకి పాల్పడ్డారని ఆరోపిస్తున్న కానుగు రాజీవ్ గౌడ్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ప్రశ్నిస్తే బదిలీకి పాల్పడ్డారని ఆరోపిస్తూ, మండలం లోని వంగపల్లి గ్రామంలోని, నల్లగొండ మదర్ డైరీ చిల్లింగ్ సెంటర్ రూట్ సూపర్ వైజర్‌గా పనిచేస్తున్న కానుగు రాజీవ్ గౌడ్ అనే వ్యక్తి ఆవేదన వ్యక్తం చేశాడు. శని వారం వంగపల్లి గ్రామంలో మీడియాతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా వంగపల్లి గ్రామంలోని చిల్లింగ్ సెంటర్ పరిధిలో 23 గ్రామాల నుండి పాలు రావడం జరుగు తుందని, ప్రతీ సొసైటీకి 5 పాయింట్ల చొప్పున ఫ్యాట్ కట్ చేస్తున్నారని, ఎందుకు తక్కువగా ఫ్యాట్ వేస్తున్నారు అని, మేనేజర్ సత్యనారాయణను, ప్రశ్నించానని, దీంతో తనపై కోపంతోనే స్థానిక కక్ష్యపూరితంగా తనను వేరే చోట బదిలీ చేశారన్నారు. కేవలం ఒక్క మహాబూబపేట సెంటర్ నుండి రోజుకు పది పాయింట్ల ఫ్యాట్ కలపడం జరుగుతుందని, దీంతో డైరెక్టర్ సెంటర్కు 15 వేల నుండి 20 వేల వరకు ఆదాయం పొందుతున్నాడని ఆరోపించారు. వీరి ఇద్దరిని ప్రశ్నించినందుకే తనను కావాలనే సెంటర్ నుండి పంపించి వేస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా మదర్ డైరెక్టర్ భర్త రంగారెడ్డిపై, మేనేజర్ సత్యనారాయణపై తగిన చర్యలు తీసుకోవాలని చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి, ఎండీ క్రిష్ణను కోరారు.

# విలేఖరి వెంకటేశ్వర్లు మృతికి ఏఐటియుసి సంతాపం

చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం విలేకరి పీటం వెంకటేశ్ అకాల మృతికి ప్రగాఢ సంతాప తెలియజేస్తున్నట్లు నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి తెలిపారు. చాలా సంవత్సరాలుగా జర్నలిస్టు వృత్తిలో పనిచేస్తూ ప్రజల ప్రజా సంఘాల సమస్యలను వెలుగులోకి తీసుకొని రావడంలో నిబద్ధతతో పని చేసినటువంటి వ్యక్తి వెంకటేశ్వర్లు అని తెలిపారు. వెంకటేశ్వర్లు అకాల మరణం బాధాకరమని అన్నారు. అందరితో కలుపుగోలుగా ఉంటూ ఆప్యాయంగా పలకరించే వారిని పేర్కొన్నారు. వారి మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని ఏఐటీయూసీ జిల్లా కమిటీ పక్షాన తెలియజేస్తున్నామని దేవేందర్ రెడ్డి పేర్కొన్నారు.

# గ్రామాల్లో వ్యవసాయ రంగానికి కరెంటు కోతలు లేకుండా చూడాలి

## యాదగిరిగుట్ట ఎంపిపీ చీర శ్రీశైలం




యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : గ్రామాల్లో కరెంటు కోతలు ఉండకుండా చూడాలని అధికారులకు యాదగిరిగుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం ఆదేశించారు. యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట ఎంపీడీవో కార్యాలయంలో శనివారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో ఏర్పడుతున్న కరెంటు కోతల సమస్యలపై సంబంధిత అధికారులను ఆరా తీశారు. అదేవిధంగా వివిధ గ్రామాల్లో ఉన్న రైతులకు వ్యవసాయ రంగానికి విద్యుత్పతి సమస్యలను లేకుండా చూడాలని అన్నారు. అలాగే గ్రామాల్లో పాఠశాలల్లో మరుగుదొడ్లు ఉండేలాగా చూడాలని అన్నారు. అంగన్ వాడి చిన్నారుల పట్ల వేసవిని దృష్టిలో పెట్టుకొని కరెంటు కోతలు లేకుండా చూడాలని అన్నారు. అలాగే అబ్కారి అధికారులు ఈ సమావేశంలో పాల్గొని యువత డ్రగ్స్ బారిన పడకుండా డ్రగ్స్ నిర్మూలనకు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీపీ చీర శ్రీశైలం, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి, జెడ్పీటీసీ, డిప్యూటీ తహశీల్దార్, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి పార్లమెంట్ స్దానం జిట్టా బాలకృష్ణరెడ్డికి ఇవ్వాలి

## – చింతల లక్ష్మినారాయణ



భువనగిరి మేజర్‌న్యూస్ఃరానున్న పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బీఆర్ఎస్ అధినేత కేసిఆర్ తెలంగాణ ఉద్యమ నాయకులు,యువజన సంఘాల వ్యవస్థాపక అధ్యక్షులు జిట్టా బాలకృష్ణ రెడ్డికి టికెట్ ఇవ్వాలని కోరారు.మలిదశ ఉద్యమదశ తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ అకాంక్షను ఊరుతలుగించిన వ్యక్తి అని తెల్పారు.గల్లీ నుండి డీల్లి వరకు తెలంగాణ జాత,సంబరాల పేరుతో అనేక సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించిన వ్యక్తి అని తెల్పారు. భువనగిరి పార్లమెంట్ పరిదిలోని ప్రతి వ్యక్తితో సంబందం కల్గిన ఏకైక వ్యక్తి అని తెల్పారు.గత 20 సంవత్సరాల నుండి ప్రజా సమస్యలపై పోరాడుతున్న వ్యక్తి అని,ఫ్లోరైడ్ ఉన్న 106గ్రామాలలో ఉన్న ప్రజలకు తన సోంత నిధులతో వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసినారని తెల్పారు.

# మార్కెట్ కమీటిల సెక్రటరీలతో సమావేశం

## – రెవిన్యూ ఆదనపు కలెక్టర్ బెన్ షాలోమ్

భువనగిరికలెక్టరేట్, మేజర్‌న్యూస్ ః శనివారం జిల్లా రెవిన్యూ ఆదనపు కలెక్టర్ పి.బెన్ షాలోమ్ తన చాంబర్‌లో జిల్లా మార్కెటింగ్ అధికారి సబిత,సివిల్ సప్లయ్ జిల్లా మేనేజర్ గోపి కృష్ణ,జిల్లా సరఫరాల అధికారి శ్రీనివాస్‌రెడ్డి మరియు మార్కెట్ కమీటిల సెక్రటరీలతో సమావేశం జరిపి జిల్లా మార్కెట్ కమీటిల కార్యక్రమాలను పరిశీలించారు.

